
## పంటల బీమా పథకంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం





# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 04 ఏప్రిల్, 2026 | పేజీలు : 06


# చెన్నూరులో ఇసుక మాఫియా తాండవం

* రాత్రివేళ వందల ట్రిప్పుల ఇసుక అక్రమంగా తరలింపు * సాండ్ బజార్లకు నష్టం ప్రభుత్వాదాయానికి గండి * కాంట్రాక్టర్ల అడ్డదారులు, అధికారుల మౌనం* మంత్రి అనుచరుల పేరుతో దందా? * ఫిర్యాదులు చేసినా స్పందన లేక ప్రజల ఆగ్రహం

**ప్రజాపక్షం/చెన్నూరు :** మంత్రి ఆదేశాలు ఉన్నా అమలు కాకపోవడంతో అవి కేవలం మాటలకే పరిమితం అయ్యాయా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మై నింగ్ శాఖా మంత్రి సొంత నియోజకవర్గ కేంద్రమైన చెన్నూర్ మండలంలో అదే పరిస్థితి నెలకొంది. మంత్రి ఇలా కాగా పేరొందిన ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకాలు బహిరంగంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు, పరిపాలన యంత్రాంగంపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గోదావరి నది, సమీప వాగుల్లో రాత్రి వేళ నిబంధనలు తుంగలో తొక్కి పలువురు కాంట్రాక్టర్లు వందలాది ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్ బజార్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని చెప్పినా, మరోవైపు ఇదే ప్రాంతంలో అక్రమంగా ఇసుక దోపిడీ సాగడం అధికార వ్యవస్థ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ఈ అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడకపోవడం వెనుక అధికారుల అలసత్వం ఉందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా కొందరు మంత్రి అనుచరులే ఈ దందాకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది. ఫిర్యాదులు చేసినా అధికారులు అడ్డుకునేందుకు ముందుకు రాకపోవడం, చూసీ చూడనట్లు వ్యవహరించడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల కత్తరశాల గ్రామ సర్పంచ్ భర్త సుద్దాల గ్రామంలో ఈజీఎస్ రోడ్ల కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తూ, రోడ్డు పనుల పేరుతో సమీప వాగు నుంచి రాత్రివేళ ఇసుకను అక్రమంగా తవ్విస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది ఒక్క సంఘటన కాదు, వ్యవస్థపరంగా ఏర్పడిన నిర్లక్ష్యానికి ప్రతిబింబమని గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరాను నిలిపివేసిన మైనింగ్ అధికారులు, ఇలాంటి అక్రమ తవ్వకాలను మాత్రం అడ్డుకోలేకపోవడంతో స్థానికంగా అనుమానాలు వ్యక్తం అవుతుండగా అధికారులకు అడ్డుకోవాలనే సంకల్పం లేకపోవడమా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ప్రకృతి సంపదను దోచేస్తున్న ఈ దందాపై మౌనం పాటించడం పరిపాలన వైఫల్యానికి నిదర్శనంగా మారుతోందని, అధికారపార్టీ నాయకులే ఈ దందాలో ఉన్నారన్న ఆరోపణలు వస్తున్న వేళ, వారిని కట్టడి చేయడం ద్వారానే పరిపాలనపై విశ్వాసం నిలుస్తుందని, ఇప్పటికైనా మంత్రి స్వయంగా జోక్యం చేసుకుని మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలకు చెక్ పెట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తన మాట నిలబెట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గోదావరి గర్భం ఖాళీ అవుతుండగా, పరిపాలన గౌరవం కూడా అదే దారిలో కొట్టుకుపోతుందన్న హెచ్చరిక వినిపిస్తోంది.



# చిన్నారుల ప్రాణాలతో ఐస్‌క్రీం చెలగాటం

### రూ.5వేల జరిమానాతో పల్లె పెద్దల పంజా...
### కల్తీ ఐస్‌క్రీం ముక్తగా గ్రామ పంచాయతీల తీర్మానం..

**ప్రజాపక్షం/ఎడపల్లి:** గ్రామాల్లో సాధారణంగా బెల్టుషాపులపై, జూదంపై యుద్ధం ప్రకటించడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పలు గ్రామాలు తమ పిల్లల భవిష్యత్తు కోసం మరో అడుగు ముందుకేశాయి. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి, మాక్లూర్ మండలంలోని ధర్మోరా, గుంజలి, కామారెడ్డి జిల్లా మహ్మద్‌నగర్ మండలం తెల్గాపూర్ వంటి గ్రామాల్లో ఐస్‌క్రీమ్ బండ్ల ప్రవేశాన్ని నిషేదిస్తూ గ్రామ పంచాయతీలు, గ్రామ పెద్దలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పొలిమేరల్లోనే ఐస్‌క్రీమ్ బండ్లు లోపలికి రావద్దు... వస్తే రూ. వేలు జరిమానా అంటూ వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.




**నాణ్యత లేని ఐస్‌క్రీంల వెనుక చేదు నిజాలు..**

స్థానికంగా తయారు చేసే ఈ ఐస్‌క్రీమ్‌లు కేవలం చల్లని తినుబండారాలు మాత్రమే కాదు. పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విషతుల్యాలుగా మారుతున్నాయి. ఐస్‌క్రీమ్ బండ్లు లేదా ఆటోల్లో వచ్చే ఐస్‌క్రీమ్‌లలో ఆకర్షణీయమైన రంగుల కోసం పారిశ్రామిక స్థాయి సింథటిక్ కలర్స్ వాడుతుంటారు. ఇవి పిల్లల్లో క్యాన్సర్, అలర్జీలకు దారితీస్తాయి. అపరిశుభ్రమైన నీటిని, కలుషిత నీరు ఐస్ తయారీకి వాడితే దాని వల్ల టైపాయిడ్, కలరా డయేరియా వంటి సమస్యలు తలెత్తుతాయి. మోతాదుకు మించి తీపి, ఐస్ వల్ల చిన్న వయస్సులోనే పళ్లు పుచ్చిపోవడం, చిగుళ్ల సమస్యలు వస్తున్నాయి. వీటిలో వాడే నాణ్యత లేని నూనెలు, ఎసెన్స్‌ల వల్ల పిల్లల రోగనిరోధక శక్తి తగ్గి, తరచూ జలుబు, దగ్గు, అస్తమా వంటి శ్వాసకోశ ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని పలు గ్రామ పంచాయతీ పెద్దలు ఆరోపిస్తున్నారు.

# ముధోల్ నియోజకవర్గానికి మహర్దశ

### 6న సిఎం రాకతో అభివృద్ధిపై ఆశలు..
### 180 కోట్ల రూపాయల నిధులు బాసర మాస్టర్ ప్లాన్‌కు..
### 200 కోట్ల రూపాయల నిధులు ముధోల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు..

**ప్రజాపక్షం/బైంసా:** దశాబ్ద కాలానికి పైగా అందరి ఆశలు,బాసర ఆలయ పునర్నిర్మాణం జరగాలని,ఈనెల 6న ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి బాసరకు రావడం శంకుస్థాపన చేయడంతో ఇక అమ్మవారి క్షేత్రంలో అభివృద్ధి జరుగుతుందన్న ఆనందం భక్తుల్లో నెలకొంది.గతంలో ఉన్న పాలకులు బాసర ను నిర్లక్ష్యం చేశారని అమ్మవారి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని శాసనసభ్యుడిగా ఎన్నికైన అప్పటి నుంచి పట్టు వదలని విక్రమార్కునిలా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీలో పదేపదే ప్రస్తావించడం,ముఖ్యమంత్రి,మంత్రులను కలవడంతో శంకుస్థాపనకు బీజం పడింది.పుష్కరాలపై ముఖ్యమంత్రి నిర్వహించిన అధికారిక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొనడంతో మరింత ప్రధాన్యత ఏర్పడింది.బాసరకు నిధుల మంజూరు అయ్యాయని సీఎం తెలియజేయడంతో అక్కడే అధికారిక సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పి,మా ముధోల్ నియోజక వర్గానికి ఇంటిగ్రెటెడ్ పాఠశాల ఇవ్వాలని,నియోజకవర్గం చాలా వెనుకబడిందని,పాఠశాల మంజూరు చేస్తే,మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎంకు విన్నవించడంతో ఆగ మేఘాల మీద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ఎమ్మెల్యే పటేల్ ఒప్పించి,మెప్పించి నియోజకవర్గానికి 380 కోట్ల రూపాయలు తేవడంతో సఫలీకృతుడు అయ్యాడని చెప్పవచ్చు,కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే హయంలో బాసర ఆలయ పునర్ నిర్మాణం జరగడం,ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు వంటి పనులు పూర్తయితే చిరస్థాయిగా నిలిచిపోతాయి.ముధోల్ లోని ఐ హాస్పిటల్ ముందు ఉన్న 15 ఎకరాల్లో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం జరగనుంది.200 కోట్ల రూపాయల నిధులతో,కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని అంగులతో స్కూల్ ఏర్పాటు కానుంది.హై టెక్నాలజీ తో కూడిన ఇంటిగ్రెటెడ్ పాఠశాల ఏర్పాటు అయితే ఆ పాఠశాలలో 3వేల మంది విద్యార్థులు విద్యసభ్యసిస్తారు.ఈ పాఠశాల ముధోల్ ప్రాంతానికి తలమానికం కానుంది.అదేవిధాంగా బాసర ఆలయం రాజగోపురాలు,అత్యధిక హంగులతో ఆలయ నిర్మాణం జరిగితే,అమ్మవారి క్షేత్రానికి మరింత భక్తులు రానున్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో,ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ,జిల్లా అధికారులు,కలెక్టరెట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నల్ల మనోహర్ రెడ్డికి ఘన సన్మానం

ప్రజాపక్షం/సుల్తానాబాద్:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన నల్ల ఫౌండేషన్ అధినేత సామాజిక సేవకుడు నల్ల మనోహర్ రెడ్డిని బిజెపి నాయకులు కందునూరి కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడే వ్యక్తి నల్ల మనోహర్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించడం హర్షించదగ్గ విషయమని కందునూరి కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,పలువురు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకులకు పరామర్శ



ప్రజాపక్షం/ముత్తారం: పచ్చకామెర్లు వ్యాధితో బాధపడుతున్న పలు కుటుంబాలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపద్ధి కిషన్ రెడ్డి పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కూన దేవేందర్ , పోలం కిరణ్, ఐలాపురం విష్ణుమాచారి గత కొద్దిరోజుల నుండి పచ్చ కామెర్ల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పరమర్శించి యువకుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తను మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతుల సహకారం అందిస్తామన్నారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉద్యోగాల పేరిట మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్




ప్రజాపక్షం/పెద్దపల్లి :పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయిస్తామని చెప్పే ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు.ఏ బిల్లులు జిల్లా స్థాయిలో మంజూరు కావు అనే విషయాన్ని గమనించాలనీ, మోసగాళ్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా నిరుద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా ఉద్యోగాలు పెట్టిస్తామంటే నమ్మవద్దనీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు వారధి సొసైటీ ద్వారానే జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఆధ్వర్యంలో భర్తీ చేయడం జరుగుతుందని,ఇట్టి విషయంలో ఉద్యోగ ఆశావహులు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల వారధి ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఏవైనా ఉద్యోగ అవకాశాలు వుంటే వారికి ఇన్ఫర్మేషన్ అందచేయబడుతుందనీ, పెద్దపల్లి జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించడానికి వైద్యులు మరియు మా మిగతా సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విశ్వ కళ్యాణం మ్యాట్రిమోనీ సేవలు ప్రారంభం



ప్రజాపక్షం/సుల్తానాబాద్: విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన “విశ్వకళ్యాణం మ్యాట్రిమోనీ” సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘనంగా ప్రారంభించారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని మహమ్మాయి దేవాలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరిరోజు జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, స్థానిక ప్రజలు,విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ,ఆధునిక డిజిటల్ యుగంలో సంప్రదాయాలను కాపాడుతూ,సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ మ్యాట్రిమోనీ ప్లాట్‌ఫాం రూపుదిద్దుకుందని తెలిపారు. విశ్వబ్రాహ్మణ యువతకు సరైన జీవిత భాగస్వాములను సులభంగా కనుగొనేందుకు ఇది ఒక వేదికగాఉపయోగపడుతుందని పేర్కొన్నారు.డిజిటల్ విధానంలో ప్రారంభమైన “విశ్వకళ్యాణం మ్యాట్రిమోనీ” ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణుల మధ్య అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని, సమాజ ఐక్యతకు ఇది దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం విశ్వబ్రాహ్మణ సమాజంలో కొత్త ఆశలను నింపడంతో పాటు, సాంకేతికతను వినియోగించి సామాజిక సేవలను మరింత విస్తరించే దిశగా ఒక మంచి ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిల్ల మల్లయ్య, చిన్నకల్వల, చిన్నబోంకురు సర్పంచులు ఏరుకోండ స్రవంతి రమేశ్, అబ్బోజు కవిత బ్రహ్మచారి మరియు మాట్రిమోనీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎల్ ఫ్యాన్‌పార్క్




ప్రజాపక్షం/నిజామాబాద్ :ఐపిఎల్ క్రికెట్ అంటే ఇష్టపడని అభిమానులుండరని, స్టేడియంలోకి వెళ్లి చూసి ఆనందించే అవకాశం తక్కువ మందికే ఉంటుందని క్రికెట్ అభిమానుల కోసం నిజామాబాద్‌లో ఫ్యాన్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు బీసీసీఐ ఆపరేన్ మేనేజర్ వికాస్ పండిత్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో టాటా ఐపిఎల్ 2026 ఫ్యాన్‌పార్క్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్టేడియంలోకి వెళ్లి క్రికెట్ మ్యాచ్ చూడాలని ఆశ ఉండి నిరాశ చెందే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా 50 నగరాలలో ఈ ఐపిఎల్ ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రౌండ్‌లో శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 2.30 గంటలకు మ్యాచ్‌లు ఉంటాయన్నారు. నిజామాబాద్‌లో నాల్గవ సారి ఏర్పాటు చేసిన ఈ ఫ్యాన్ పార్క్‌ను క్రికెట్ అభిమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎటువంటి రుసుము చెల్లించకుండా ప్రత్యక్ష అనుభూతిని పొందవచ్చన్నారు. ఈ ఫ్యాన్ పార్కులో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. బిగ్ స్క్రీన్‌పై క్రికెట్ చూస్తూ స్టేడియం అనుభూతిని పొందేందుకు చక్కటి అవకాశమన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గ ప్రజల ఆరోగ్య క్షేమమే ధ్యేయం

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను బాబు



ప్రజాపక్షం/ముత్తారం : మంథని నియోజకవర్గ ప్రజల ఆరోగ్య క్షేమమే మా ధ్యేయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.కాగా ఈ కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపెల్లి డిసిపి రామ్ రెడ్యా, ఎసిపి మడత రమేష్, గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ తో పాటు తదితరులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు మాట్లాడుతూ శ్రీపాద రావు సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.ఈ నెల 13 వ తేదీన కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని దుద్దిల్ల శ్రీను బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా చైర్మన్ లు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు, యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకుల తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు అడ్డాగా ప్రయాణ ప్రాంగణం !




ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:మండలంలోని చిరువ్యాపారులకు వెంకటపురం గ్రామంలోప్రయాణప్రాంగణం మొక్కజొన్న కంకులు పెట్టుకోవడానికి అడ్డా మారింది.అక్కడ నిలబడి బస్సుకోసం నిలబడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.గ్రామసచివాలయం ప్రక్కనే ఉన్న పట్టించుకునే నాధుడుకరువయ్యాడని ప్రయాణీకులు చెప్పకోలేని పరిస్థితినెలకొందని స్థానికులు అంటున్నారు.ప్రక్కనే గ్రామసచివాలయం ఉందని ప్రజాప్రతినిధులు ఉన్నారని బెదురు లేకుండా పోయిందని వాపోతున్నారు.ఆర్టీసిఅధికారులు అక్కడ చిరువ్యాపారులు సామాగ్రి పెట్టుకుని ప్రయాణికులకు అసౌకర్యవంతంగా ఉందని,మొక్కజొన్న కంకులు,స్థానికేతరులకు అడ్డాగా మారిందని అంటున్నారు.ప్రజాప్రతినిధులు,ఆర్టీసీ అధికారులు పట్టించుకుని ఆటంకపరుచులకు అడ్డాగా మారకూడదని కోరుకుంటున్నారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అధికారులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్, ఎగుట్ల కనకయ్య, నాగం కుమార్, చిమల్ల మల్లేశం,స్తంబ లచ్చయ్య , వేముల నాగరాజు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు బోరు మోటర్ ప్రారంభం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని రెండో వార్డు కళాధర్ కాలనిలో గత కొన్ని సంవత్సరాల నుండి త్రాగు నీరు సమస్యగా మారింది.సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ఎలక్షన్స్ లో కళాధర్ కాలనీకి (ఎస్టి కాలనీ )ప్రజలకు ఈ త్రాగునీరు సమస్యని పరిష్కరిస్తానని మాట ఇవ్వగా శుక్రవారం బోర్ కి విద్యుత్తు మోటరు పెట్టించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు కళాధర్ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుపెద్ది కవిత, మాజీ ఎంపిటిసి పోతుపెద్ది కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డ్ మెంబర్ కోలిపాక లక్ష్మి చంద్రయ్య,పూదరి స్వప్న మహేందర్, కాలనీవాసులు పోలం చిరంజీవి,కూన రాజేందర్, కూన దేవేందర్, బెల్లంకొండ సుమన్, పొలం స్వామిరాజ్,తిరుపతి, బొడ్డు గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

ప్రజాపక్షం/భీమ్‌గల్ :నియోజకవర్గంలోని బాల్కొండ, మెండోరా, బీమ్‌గల్ మండలాల్లోని పలువురిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మెండోరా మండలం దూద్‌గాం గ్రామంలో మాజీ సర్పంచ్ పసుల శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందటంతో వారి, పోచంపాడ్‌లోని టీఆర్ఎస్ నాయకులు సంజీవ్ తండ్రి కాలం చేయటంతో, బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకులు శివ తల్లి కాలం చేయటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే భీమ్‌గల్ మండలం చేంగల్ బీఆర్ఎస్ నాయకులు మోండేలా లింగం అన్న కాలం చేయటంతో, గోన్‌గొప్పుల బీఆర్ఎస్ నాయకులు భూమేశ్వర్ తల్లి కాలం చేయటంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌లు బాబా, రాజు, నాయకులు రాజారెడ్డి, ప్రసాద్, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజారెడ్డి, గంగారెడ్డి, అనిల్, భాస్కర్, రాహుల్, సందీప్ తదితరులున్నారు.

## దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే కవితక్క పోరాడింది



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌: దొడ్డి కొముర‌య్య జయంతి సంధర్బంగా తెలంగాణ జాగృతి జిల్లా శాఖ ఆద్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే తొలి అమరుడు దొడ్డి కొమురయ్యనే అని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన తెలంగాణ జాగృతి, కవితక్క పోరాడుతుందన్నారు. నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం తర్వాత జాగృతి ప్రజల కోసం పనిచేస్తామన్నారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, నాయకులు చంటి శ్రీనివాస్ ,రంగరవేణి లక్ష్మ ణ్, జంగ అపర్ణ, యండి సల్మ, నవ్య, సుల్తానా, పవన్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



ప్రజాపక్షం/కొత్తపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ బైపాస్‌పై చోటు చేసుకుంది. కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి ప్రకారం కరీంనగర్ పట్టణానికి చెందిన సయ్యద్ అత్యాబ్ (21), స్నేహితుడు అబ్దుల్ రెహమాన్ (19)తో కలిసి గురువారం రాత్రి హౌజింగ్ బోర్డు కాలనీ నుంచి బొమ్మకల్ బైపాస్ వైపు కారులో వెళుతుండగా వీ కన్వెన్షన్ వద్ద ఎదురుగా ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు.మృతులు బిటెక్ చదువుతున్నారు. సంఘటనా స్థలాన్ని సిపి గౌష్ ఆలం, ఏసిపి విజయ్ కుమార్ పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి చెప్పారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్

ప్రజాపక్షం / హుజురాబాద్ : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డు ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో.. గ్రామ గ్రామాన ఇండ్ల నిర్మాణ పండుగ

- జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన షేక్ సాధుల్ల షేక్ ఇమామ్ భీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని శుక్రవారం గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కానుకగా చీరను ఎమ్మెల్యే అందజేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ...జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసిన సీఎంకి జగిత్యాల ప్రజల పక్షాన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల పట్టణంలో 4500 డబల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించామని పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నేడు సాధ్యం అయిందని వారు అన్నారు. అర్హులైన అందరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో గ్రామ గ్రామాన ఇండ్ల నిర్మాణ పండగ నెలకొంది అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వంతో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, గట్టు సతీష్, గ్రామ సర్పంచ్ బత్తిని రవీణ మహేష్, ఉప సర్పంచ్ సునంద, వార్డు సభ్యులు గాదె మధు, చిలువేరి నాగరాజు, కార్యకర్తలు గాదె శ్రీనివాస్,అనవేని తిరుపతి, గుగ్గిళ్ల గంగన్న, శ్రీపాల్, గుటరాజ్ పల్లి సర్పంచ్ వాసాల రాధ మల్లేష్, మాజీ ఎంపీటీసీ దమ్మ సురేందర్ రెడ్డి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

సిపిఎం పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్



ప్రజాపక్షం/జమ్మికుంట: ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం నిధులు దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి దండిగారి సంతోష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పట్టణానికి సంబంధించిన 30 వార్డులో పారదర్శకంగా వార్డు సభలు నిర్వహించలేదని మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహించారని ఆయన ఆరోపించారు. పట్టణంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, ఏయే వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో ఈ వార్డు సభల సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆ వార్డులో ఉన్న ప్రజలను భాగస్వామ్యం చేయాలని అలా కాకుండా 99 రోజుల ప్రణాళిక అంటూ మొక్కుబడి కార్యక్రమం నిర్వహించారని అన్నారు. ఒకే పార్టీకి సంబంధించిన కార్యకర్తలు లేదా ఆయా కౌన్సిలర్ల కనుసన్నాలలో మాత్రమే వార్డు సభలు నిర్వహించారు తప్పితే, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ కానీ, కౌన్సిలర్లు అంతగా పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రైనేజీ సమస్యలు అలాగే కోతుల బెడద ట్రాఫిక్ సమస్యలు, ఎండాకాలం లో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు, చర్యలు తీసుకోవాలన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ఇండ్లను మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం వార్డులో ఎవరి ఇష్టానుసారం వారు అక్రమన చేసుకొని ఇండ్లకు తాళాలు వేసుకుంటున్న చూసి చూడనట్లు వివరిస్తున్న మున్సిపల్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం వారసంత టెండర్ పూర్తయి, మున్సిపాలిటీకి 40 నుండి 50 లక్షలు ఆదాయం వస్తున్నప్పటికీ వారసంతలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్లు పాలకవర్గాలతో కుమ్మక్కై వినియోగదారులను అమ్మకం దారులను, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రజల్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్డూరి కిషోర్, గడ్డం శోభన్ లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పోవాలి:తెలంగాణలో మార్పు రావాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : రెండేళ్ల పాలనలోనే సీఎం రేవంత్ రెడ్డి పోవాలి, మార్పు రావాలి అనే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా కేసీఆర్ పోయి మార్పు రావాలనే నినాదంతోనే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారని స్పష్టం చేశారు. ఈ రెండేళ్ల కాలంలో రేవంత్ రెడ్డి పాలన పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇటీవలే రాజీనామా చేసిన పెద్దాయన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం జగిత్యాలలోని తన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇంతకాలం పార్టీలో తన అడ్డు తొలగించుకునేందుకే నామినేటెడ్ పదవుల్లో జాప్యం చేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం పునరుద్ధరణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న విమర్శలు రాజకీయ కోణంలో మాత్రమే ఉన్నాయని.. కానీ పునరుద్ధరణ పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి సీ.ఆర్. పాటిల్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలు మొత్తం ప్రాజెక్ట్‌లో చిన్న భాగమేనని తెలిపారు. ఈ మూడు బ్యారేజీలను పునరుద్ధరించడానికి సుమారు రూ.500 కోట్లలోపే ఖర్చవుతుందని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక వచ్చినా అమలు చేయలేదని గుర్తు చేశారు. ప్రాణహిత నది జలాలను వినియోగించుకునే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీసం సరైన డిజైన్ కూడా రూపొందించలేదని అన్నారు. బడ్జెట్‌లో కేవలం రూ.152 కోట్లు మాత్రమే కేటాయించడం నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కడెం, ఎస్ఆర్ఎస్పీ ద్వారా 100 టీఎంసీల నీటి లభ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు జీవనాధారమని, హైదరాబాద్ తాగునీరు, పారిశ్రామిక అవసరాలు, మూసి ప్రక్షాళన అన్నీ దీనిపైనే ఆధారపడుతున్నాయని చెప్పారు. మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకపోతే దాదాపు 18 లక్షల ఎకరాల సాగు భూమి, హైదరాబాద్ అవసరాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోతే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణను తక్షణమే చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని, లేకపోతే ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తెలంగాణ సమాజం క్షమించదని జీవన్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల అభిమానానికి కృతజ్ఞతలు ప్రజా సేవ చేసే విషయంలో తప్పకుండా ఏదో ఒక పార్టీలో చేరాల్సిన ఆవశ్యకత ఉందన్న జీవన్ రెడ్డి భవిష్యత్ రాజకీయ నిర్ణయాలు అభిమానులు అనుచరుల అభిప్రాయం మేరకు తీసుకుంటానని అన్నారు. తనపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉన్న మరో రెండు వారాల్లో తాను ఏ పార్టీలో చేరుతాననేది మీడియా ద్వారానే ప్రకటిస్తానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా,గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు పై విమర్శనాత్మక ధోరణిలో మాట్లాడిన జీవన్ రెడ్డి కేంద్రమంత్రి సీ.ఆర్. పాటిల్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.,రాష్ట్ర ప్రభుత్వాన్ని కడిగేయడం చూస్తే ఆయన బీఆర్ఎస్ లో చేరడం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. నాయకులు జున్ను రాజేందర్, కళ్ళెపెల్లి దుర్గయ్య, అశోక్,సురేందర్,ఉన్నారు.



## లక్కీ డ్రా విజేత ప్రకటన




ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్‌లో ద బ్రాండ్ ఫ్యాక్టరీ వస్త్ర దుకాణంలో శుక్రవారం లక్కీడ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై విజేతలను ప్రకటించారు. విజేతలకు కాల్ చేసి స్వయంగా ఎమ్మెల్యే అభినందించారు. మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండో బహుమతిగా రూ.50 వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతిరవి వర్మ, నాయకులు గంగాధర చందు, మిడిదొడ్డి నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకుడు సత్యపాల్, పులి అజయ్, రాయుడులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

హాజరైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

ప్రజాపక్షం/జమ్మికుంట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. కురుమ సంఘం అధ్యక్షుడు గోపు తిరుపతి, ఎగిత అశోక్, కోరే రవీందర్, కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.

## గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతం

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువుల గాలికుంటూ వ్యాధి నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాలికుంటూ వ్యాధి నివారణ కోసం పశువులకు ఉచితంగా టీకాలు వేయడం జరిగింది. గ్రామ పశు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఈ టీకాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్ , అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరగొండ సంతోష్

ప్రజాపక్షం/వీణవంక:తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరగొండ సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి హాజరై ఆయన నియామకాకి ఉత్తర్వులిచ్చారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నందుకు గుర్తించి తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, స్టేట్ కార్యదర్శి నీల నాగరాజు, ఉద్యమ కారులందరికీధన్యవాదాలుతెలియజేశారు.

## మున్నూరు కాపు సంఘం కార్యదర్శిగా కోలా రాజేందర్ నియామకం

ప్రజాపక్షం/మెట్‌పల్లి:జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యదర్శిగా కోలా రాజేందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చెదులు సత్యనారాయణ ఆయనకు నియామక పత్రాలను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్,మండల అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ ఎంపిపిగురజాల రాజారెడ్డి,నాయకులు శంకర్,మహేందర్,సర్పంచ్ బస ఆనంద్, పాల్గొన్నారు.

## వంట గ్యాస్ కొరత తీరేదెప్పుడు

ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఇండియన్ గ్యాస్ వినియోగదారులను వంట గ్యాస్ కొరత వెంటాడుతూనే ఉంది. ఇలా గ్యాస్ లోడు రాగానే అలా వందలాది సంఖ్యలో వినియోగదారులు మండల కేంద్రంలోని సోమగిరి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ముందర క్యూలు కడుతూ బారులు తీరుతున్నారు. శుక్రవారం రోజున గ్యాస్ ఏజెన్సీ ముందర ఉదయం 8 గంటల నుండి మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండలో సైతం గంటల తరబడి లైన్లో నిలబడి తీసుకెళ్లాల్సిన పరిస్థితి తలెత్తిందని, తమకు ఇబ్బందులు తొలిగేది ఎప్పుడు అని ప్రశ్నిస్తున్నారు.

## కనీవినీ ఎరుగని రీతిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/కరీంనగర్:ఈనెల 5వ తేదీన ఆదివారం కరీంనగర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరపున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు 5వ తేదీన జరగనున్న మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్ డిఒ మహేశ్వర్ దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ 5వ తేదీన కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు ప్రజాప్రతినిధులు దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతం లో కంటే కనీవినీ ఎరుగని రీతిలో మును పెన్నడు జరగని విధంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాలను నిర్వహించుకుందామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీన భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన దళితులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. దళిత సంఘాలనాయకులు ప్రతినిధులుపెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన అందరి బాధ్యత

ప్రజాపక్షం/గొల్లపల్లి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిదుస్తుందని నదుస్తుందని ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు నాయకులు, దొడ్డి కొమరయ్య విగ్రహ కమిటీ సభ్యులు అన్నారు.శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో కచ్చు కొమురయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 99 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం ,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కీర్తించారు.ఆనాటి దేశ ముఖ్ ల అసంబద్ధ పాలనకు వ్యతిరేకంగా అత్యంత ధైర్య సాహసాలతో పోరాటం జరిపారని గుర్తు చేశారు. కొమురయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణలో అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు జరిగాయని ఈ ఉద్యమాలకు దొడ్డి కొమురయ్య పోరు పటిమ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు .తెలంగాణ రైతాంగ పోరాటంలో భాగంగా కొండరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం,కచ్చుకొమురయ్య ,చౌటపల్లి తిరుపతి, బిసి, ఎస్‌సి,ఎస్‌టి, జెఏసిపట్టణ అధ్యక్షుడు సాతాల లక్ష్మణ్ ,బిజెపి నాయకులు కట్ల మహేష్ ,జంగిలి సత్యం,గంగాధర మధుసూదన్ ,వార్డు సభ్యులు ఆవుల చందల్ ఆవుల రాజశేఖర్,సంగం కళ్యాణ్,సంధ వేణి సతీష్ ,గడ్డం గంగాధర్,కాల్వ మధు ,లక్ష్మణ్,ఆవుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చందర్

ప్రజాపక్షం/పెద్దపల్లి:పెద్దపల్లిలో శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్, రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా తో కలిసి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడిగా మెరుగు చందర్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశా రు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్, అ ఖిల్ పాషా లు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాల ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీని విస్తరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు చందర్ మాట్లాడు తూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని



నిలబెట్టుకునేలా కృ షి చేస్తానని తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లి పార్టీని మరింత బలపరచడమే తన ప్రాధాన్యమని చెప్పారు. పెద్దపల్లిలో టీఆర్‌పీ కార్యాలయం ప్రారంభం కేవలం ఓ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు సంకేతంగా కనిపిస్తోందన్నారు. స్థానికంగా కొత్త నాయకత్వాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం ద్వారా పార్టీ తన విస్తరణ వ్యూహాన్ని అమలు చేస్తోందని స్పష్టమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, జాషువా, శివదాసు రమేష్, నరేష్, మెరుగు సతీష్, ఎర్రం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/రాయికల్ : జగిత్యాల పట్టణంలో వాకో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ 202627లో కోచ్ కనుక ప్రభాకర్ వద్ద శిక్షణ పొందిన రాయికల్ కి చెందిన 23మంది విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. ఇందులో భాగంగా బొమ్మకంటి ఋగ్వేద్, కడకుంట్ల సాత్విక్, మీసరి పటేల్, చిలువేరి సమన్వి, అశ్వితనందలకు బంగారు పతకాలు,బొమ్మకంటి శ్రీయాన్,రాజారపు శివాని,రాజారపు నిత్యశ్రీ,అక్కపెల్లి అన్విత్ రెడ్డి, వేల్పుల ప్రహర్షిత, కనుక విక్రాన్త్‌లకు రజత పతకాలు,గంట్యాల హర్షిత్,బూర్గుల శ్రీకృతి, బండపల్లి ధన్యశ్రీ, బండపల్లి మనిరుద్, తాటిపాముల హర్షికసాయి, స్తంభం పావని, పడకంటి జాహ్నవి కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పతకాలతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు,జిల్లా అధ్యక్షులు మోర సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి రథోత్సవం

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలోని గుట్టపై ఉన్న చారిత్రక రామాలయంలో నిన్న అర్ధరాత్రి నుంచి శుక్రవారం భక్తులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు.తాట్లవాయి రామాలయం గుట్ట క్రింద జరిగే రథోత్సవం ఘనంగా నిర్వహించారు బ్రాహ్మణోత్తముల వేద మంత్రాల సాక్షిగా శ్రీరాముడు సీతాదేవి లక్ష్మణుడు ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను అశ్వా శావా పై భక్తులు భజనలతో ఆలయ నుండి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి రథం పై శ్రీరాముల వారి సకుటుంబ ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ రథోత్సవం నిర్వహించగా భక్తులు తాట్లవాయి రామస్వామి గోవిందా అనే నామస్మరణతో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల, నిర్మల్, కరీంనగర్ మంచిర్యాల్ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం,ఉప సర్పంచ్ మారుపాకనారాయణ, పండితులు శ్యామ్ సుందర్ ఆచార్యులు ,రంగా ఆచార్యులు ధృవ చార్యులు , మురళి ఆచార్యులు, మనోహర ఆచార్యులు, మదన్మోహన్ ఆచార్యులు మరియు మాజీ సర్పంచ్ కొసరి మహేష్ పాలకవర్గం రాజోళ్ళ లాహిరి మహిపాల్,చుక్క పెద్దులు యమశ్రీ వేంకటి సురేష్,గంగాధర్ తదితర గ్రామల ప్రజా ప్రతినిధులు ,వేలాది భక్తులు పాల్గొన్నారు.

## ధరూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేయగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుగా సల్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా శీలం గంగారెడ్డి ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని గ్రామ సర్పంచ్ శీలం సురేందర్, మున్నూరు కాపు సంఘం నాయకులు, కుల సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు సల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సల్ల లక్ష్మణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధరూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నాయకులు, సభ్యులు,పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీకి తీవ్ర గాయం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామం లో ఉపాధి హామీ పనులలో భాగంగా గుట్టకు గుంతలు తవ్వే పనులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన తాళ్ల రామ అనే మహిళా కూలీకి ప్రమాదవ శాత్తు గడ్డపార కాలుకు కుచ్చుకోవడం తో తీవ్ర రక్త ప్రసారణ జరిగినట్లు తెలిసింది. ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో విషయం తెలుసుకున్న తాళ్ల రామ భర్త తాళ్ల లక్ష్మి నారాయణ బాధితురాలు అయిన తన భార్య రామ ను హుటా హుటీనా పెద్దపల్లి ప్రభుత్వఆసుపత్రి కి తరలించగా వైద్యులు కాలికి కుట్లు వేసి చికిత్స నిర్వహించినట్లు భదితురాలు తాళ్ల రామ చెపుతున్నారు.

## కేరళలో ప్రజలకు తెలంగాణ గ్యారంటీ అని మాట్లాడడం సిగ్గుచేటు

### సుంకరి సంపత్ ఎఐఎడబ్ల్యు యూ రాష్ట్ర కమిటీ సభ్యులు

ప్రజాపక్షం/కరీంనగర్:కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేరళ రాష్ట్రంలో నీతులు చెప్పడం సిగ్గుచేటని, ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ స్టేట్ కమిటీ మెంబర్ సుంకరి సంపత్ ఎద్దేవా చేశారు. ఈరోజు స్థానిక ముకుంద లాల్ మిశ్రా భవన్ లో ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని, అదే విధంగా మహిళలకు నెలకు 2500, పెళ్లి చేసుకున్న నిరుపేదలకు పెళ్లి కూతురుకు తులం బంగారం, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చి జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని, దళితులకు 12 లక్షలు భరోసా కింద ఇస్తామని, తమ ఎన్నికల మేనిఫెస్టో ఇంటింటికి తిరిగి హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు ఈ హామీల అమలు కోసం కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదన్నారు. ఉపాధి హామీ పనికి 90 నిధులనుండి 60 శాతానికి కుదిస్తే రేవంత్ రెడ్డి ఎందుకని ప్రశ్నించలేదు ఎదిరించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయడానికి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని మరి ఏ విధంగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేస్తారని ప్రశ్నించారు..? ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేరళ రాష్ట్రానికి వెళ్లి తెలంగాణలో బాగా సాధించినమని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉపాధిహామీ కార్మికులకు బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించలేదు. అభివృద్ధిలో కేరళ రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం ఆమడ దూరంలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలన్నీ అమలు చేసినవని కేరళ రాష్ట్రంలో చెప్పడం సిగ్గుచేటు అనే విషయమని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఐదు లక్షల ఇండ్లు నిర్మించి నిరుపేదలకు గృహప్రవేశం చేయించింది ఎర్రజెండా ప్రభుత్వం, తెలంగాణలో ఎన్నీ ఇందిరమ్మ ఇండ్ల ను పూర్తి చేశారో ప్రభుత్వ లెక్కలు చూస్తే అర్థమవుతుంది. ఈ బడ్జెట్ లో కేటాయించిన అరకొరా నిధుల తో ఏ రకంగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తారో ప్రభుత్వం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ మేనిఫెస్టోతో గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతూ సమరశీల పోరాటాలకు ప్రజల్ని సన్నద్ధం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మిరాల రవి, బుర్ర రత్నాకర్ గౌడ్, బిస రాజు, కళ్యాణపు అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిరిజన డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** గిరిజన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆదిలాబాద్‌లోని గిరిజన డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం 10.30 గంటలకు జాబ్‌డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివకృష్ణ తెలిపారు. ఈ ఉపాధి మేళాలో ఎంపవర్మెంట్ సర్వీసెస్, కాలిబర్, 24/7, పేటీఎం, పీవీఆర్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. ఈ జాబ్ డ్రైవ్ ద్వారా టెక్నికల్ ఉద్యోగాలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెలికాలర్లు వంటి వివిధ విభాగాల్లో నియామకాలు చేపట్టనున్నారు. ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్లు జి.లక్ష్మణ్, బి.రాజేష్ ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నిరుద్యోగ యువత తమ విద్యార్హత పత్రాలతో కళాశాలకు హాజరు కావాలని కోరారు.

## అధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష



**ప్రజాపక్షం/మావల:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని, భక్తిభావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష అన్నారు. ఆదిలాబాద్‌లోని రాంపూర్ రోడ్డులో గల బొంబాయి జిన్నింగ్ మిల్లు ఆవరణలోని శ్రీకృష్ణ ఆలయాన్ని ఇస్కాన్ ఆధ్వర్యంలో పునర్నిర్మించేందుకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీస్ దంపతులు హాజరయ్యారు. ఇస్కాన్ ఆలయ ప్రభుజీ ప్రణవానంద నేతృత్వంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను చైర్‌పర్సన్ పరిశీలించి, నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మహేష్‌కుమార్ కేతన్, బండారి సతీష్, మడావి రాజు, బండారి దేవన్న పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** గంజాయి,నిషేధిత మాదకద్రవ్యాలు,పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.శుక్రవారం మండల కంద్రంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పలు కిరాణా దుకాణాలు,ఇతర దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓ లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అలాగే ఎవరైనా గంజాయి,నిషేధిత మాదకద్రవ్యాలు విక్రయించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/తలమడుగు:** హిందూ సామ్రాజ్య స్థాపకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలను తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కేంద్రంలోని శివాజీ విగ్రహానికి సర్పంచ్ మోడెపు వెంకన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి స్వరాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ సాహసకృత్యాలు, దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాగి దీపక్, ప్రధాన్‌వామన్, తోట శ్రీనివాస్,



వర్ధన్, అర్జున్, మల్లయ్య, సాయి, గ్రామానికి చెందిన యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై, కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. బహుజన ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ఇటువంటి కార్యక్రమాల ద్వారా స్మరించుకోవడం వల్ల నేటి తరానికి వారి గొప్పతనం తెలుస్తుందన్నారు. బీసీ సంక్షేమానికి ప్రభుత్వం



అధిక ప్రాధాన్యత ఇస్తోందని, దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సోనియా, పట్టణ తహసిల్దార్ సంపత్ శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీనివాస్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శబరి మాత విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో శ్రీ సద్గురు పరమహంస శబరి మాత నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో చివరి రోజైన శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శబరిమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో రుయ్యాడి గ్రామం భక్తులతో కిటకిటలాడింది. విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఆధ్యాత్మిక గీతాలు, మాత నామస్మరణతో గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసింది. తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, విజయడైరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి ఈ వేడుకలో పాల్గొని శబరి మాతను దర్శించుకున్నారు. వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి



మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాకేష్, ఆశ్రమ సభ్యులు రాజమల్లు, వెంకట్‌రెడ్డి, మోతి శ్రీనివాస్, లోక ప్రవీణ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, సాంబశివ, గంగాధర్, రఘుకుల్‌రెడ్డి, అశోక్, సాయి కిరణ్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# కోసాయిలో ముగిసిన కబడ్డీ పోటీలు

### విజేతలకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలంలోని కోసాయి గ్రామంలో హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కబడ్డీ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుండి వచ్చిన జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. పోటీల్లో కొలం రాజ్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, సేవ క్లబ్ ద్వితీయ, దహెగాం తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నాయి. అలాగే బోరిగాం (నాల్గవ), ఏహెచ్‌ఎస్ తాంసి(ఐదవ), అట్నంగూడ (ఆరవ), డొంగరగావు(ఏడవ), కైరుగూడ(ఎనిమిదవ) జట్లు వరుస స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుచుకున్నాయి. విజేత జట్లకు గ్రామ సర్పంచ్ శైలజ రవి, ఉపసర్పంచ్ రామారావు, గ్రామ పటేల్ దుర్వ దాదేరావు, మహాజన్



మెస్రం సుభాష్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మాడవి ప్రహ్లాద్, సిడం దూరంత్, కేశవరావు, టెకం రాము పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ఏసు కీర్తనలతో ప్రార్థనలతో చర్చిలు కిక్కిరిసిపోయాయి. ఎడపల్లి మండల కేంద్రంలోని బేతనియా ఫెలోషిప్ చర్చిలో పాస్టర్లు తిమోతి రాజు క్రీస్తు కీర్తనలు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రేమ, శాంతితో కూడిన రాజ్యాన్ని స్థాపించేందుకు ఏసు క్రీస్తూ కృషి చేశారని అన్నారు. ఏసు క్రీస్తు సన్మార్గంలో అందరు నడిచి ప్రపంచ శాంతిని పంచాలన్నారు. గుడ్ ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం ఇస్టర్‌గా పరిగణిస్తారని ఆనాడు ఏసుక్రీస్తు తిరిగి వస్తారని తెలిపారు.


## సిపిఐ నాయకుడు రమేష్ మాతృమూర్తి ఆశమ్మ మృతి

### నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** తాంసి మండలం గొడ్కూరి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి అర్దాంగి రమేష్ మాతృమూర్తి ఆశమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఆమె మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి, ఆశమ్మ పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించిన అంత్యక్రియల్లో ప్రభాకర్‌రెడ్డి స్వయంగా పాడె మోసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశమ్మ కుటుంబం చివరి వరకు సిపిఐ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేసిందని కొనియాడారు. మూడు నెలల క్రితమే సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ కిష్టన్న మృతి చెందగా, ఇప్పుడు ఆశమ్మ మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, సీనియర్ నాయకులు ఎస్ అరుణ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోతకు గురై అధ్వానంగా మారిన కప్పర్‌దేవి ఉమ్రిరోడ్డు



**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలంలోని కప్పర్‌దేవి గ్రామం నుండి ఉమ్రి(టి) వెళ్లే ప్రధాన రహదారి అద్వానంగా తయారైంది. రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కోతకు గురవడంతో పాటు, రహదారిపై భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం ద్వారా ప్రతినిత్యం కోసాయి. ఉమ్రి(టి), దెగామ గ్రామాలకు చెందిన ప్రజలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా కోసాయి గ్రామంలోని ప్రసిద్ధ రిట్ హనుమాన్ ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవికాలం ఎండలు మండుతుండడంతో మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకై గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గర్వందుల యాదలక్ష్మి స్మారకార్థం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద చలివేంద్రం ఏర్పాటుచయగా ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ఇప్పటికే మండిపోతూ ఉండడంతో వివిధ పనుల కోసం మండలంలోని మారుమూల గ్రామాల నుంచి ఇక్కడకు వచ్చే ఎంతో మంది దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడతుందన్నారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు, లక్ష్మి వైన్స్ ఓనర్స్ గర్వందుల లక్ష్మయ్య గౌడ్, అశోక్ గౌడ్, అనిల్‌గౌడ్, అజయ్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు అంజయ్యగౌడ్, మల్లేష్, వెంకట్ నాయక్, మాజీ ఎంపీటీసీ బిక్షపతి నాయక్, బీజేపి నాయకులు సాయిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లలు చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవిలో పిల్లలు చెరువులు, కుంటలు, నీటి నిల్వలు ఉండే ప్రదేశాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. మండలంలోని నిడిగొండ పెద్ద చెరువువ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక హెచ్చరిక పేరుతో నీటిలో పిల్లల భద్రత...మీ బాధ్యత అంటూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని రాజమహేంద్ర నాయక్ సందర్శించి పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పిల్లలు ఈత నేర్చుకోవాలనే ఉత్సాహంతో వెనుక, ముందు ఆలోచించకుండా చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకుంటారని, అలాంటి సంఘటనలు జరుగకుండా ఉండేందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా ముందు జాగ్రత్తలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి నరేష్, సర్పంచ్ బొమ్మ వీరస్వామి, లక్ష్మారెడ్డి, రాజు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** కరుణ, దయ, ప్రేమ, శాంతి త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని సిఎస్ఐ సెయింట్ జాన్ చర్చి పాస్టర్ రెవరెండ్ ఎస్ జోసఫ్ కిషోర్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పలు చర్చిలలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జోసఫ్ కిషోర్ మాట్లాడుతూ, ప్రపంచ మానవళి కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నతమైన వ్యక్తి యేసు ప్రభువుల వారు అని కొనియాడారు. సమాజంలో శాంతి, కరుణ ప్రేమ ఈ మానవాళికి పంచిన ప్రేమ మూర్తి అని అన్నారు. ఈ లోక పాప పరిహారథమై సిలువలో ప్రాణ త్యాగం చేశాడని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు బోధలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. వేడుకల్లో సిఎస్ఐ సంఘ సెక్రటరీ ఎస్ రవికుమార్, ట్రెజరర్ టైసన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష



**ప్రజాపక్షం /వేలేరు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం గురువారం వేలేరు మండలంలోని 14 గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో బాగంగా ఆయాగ్రామాల సర్పంచ్‌ల అధ్యక్ష తన గ్రామ సభలలో ప్రభుత్వ పథకాలు గ్రామఅభివృద్ధిపై స మీక్షా సమావేశాలు నిర్వహించగా పీచరలో ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న,వేలేరులో తహశీల్దార్ కోమి హాజరై మాట్లాడారు,గ్రామసమస్యలు శాంతి భద్రతలు,రాష్ట్రప్రభుత్వ పథకాల తీరు తెన్నులు,మహిళా సాధికారత,అభివృద్ధి పనులు,పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యే శ్రద్ద వహించడమే కాకుండా గ్రామాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం,బ్యాంక్ లింకేజీ ద్వారా అదనపు రుణాలు,సాగునీటి ఎద్దడి,తాగు నీటి సమస్యలు,ఉపాధీ హామీ పథకం వసతులే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత పింఛన్‌లు,రైతు భరోస,కళ్యాణ లక్ష్మి ,మహాలక్ష్మి తదితర పథకాలపై వివరాలు తెలియ జేశారు, గ్రామాలకు మంజూరైన నిధులు,ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులు,ఇంకా చేయాల్సిన పనులపై సమగ్రంగా సమీక్షించారు.భవిష్యత్తులో గ్రామసమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవాలసిన చర్యలపై సమీక్షసమావేశం నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలలో విస్తృతంగా చర్చించారు.కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న,ఎంఆర్ఒ కోమి,స్పెషల్ ఆఫీసర్ రవిందర్‌సింగ్,ఎస్‌బిఐ వేలేరు బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి,డాక్టర్లు వైశాలి,నవీన్ కుమార్,సర్పంచ్‌లు బిల్ల యాదగిరి,హనుమకొండ మనోజ్‌కుమార్,కూరపాటి అశోక్,అనితనర్సింగారావు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,గ్రామపాలక వర్గాలు,ప్రభుత్వ అధికారులు వివిధ గ్రామాల ప్రజలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యుపీడబ్ల్యు సిండ్రోమ్‌కు విజయవంతమైన చికిత్స



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గుండె వేగంగా కొట్టుకోవడం సమస్యతో బాధపడుతున్న 40 ఏళ్ల మహిళకు వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారు.గత మూడు నెలలుగా రోగికి తరచుగా గుండె వేగం ఒక్కసారిగా పెరిగి నిమిషానికి 250 బీట్‌ల వరకు నమోదవుతూ ఉండేది. వైద్య పరీక్షల్లో ఆమెకు సుప్రావెంట్రిక్యులర్ టాకీకార్డియా (ఎస్వీటి) సమస్య ఉన్నట్లు గుర్తించారు.అనంతరం నిర్వహించిన ఈసీజి పరీక్షలో గుండె విద్యుత్ ప్రసరణ వ్యవస్థలో అదనపు మార్గం ఉన్నట్లు తేలడంతో దీనిని (గుండె విద్యుత్ ప్రవాహంలో సమస్య) సిండ్రోమ్ గా నిర్ధారించారు.కార్డియాలజీ నిపుణులు ముందుగా ఎలెక్ట్రోఫిజియాలజీ స్టడీ (ఈఎఫ్ఎస్) ద్వారా గుండెలోని అసాధారణ విద్యుత్ మార్గాన్ని ఖచ్చితంగా గుర్తించి, అనంతరం రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ ద్వారా ఆ మార్గాన్ని తొలగించారు.ఈ కేసులో గుండె ఎడమ వైపున ఉన్న అదనపు మార్గాన్ని చేరుకోవాల్సి రావడంతో ట్రాన్స్‌సెప్టల్ పంక్చర్ అనే ప్రత్యేక విధానాన్ని ఉపయోగించి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ క్లిష్టమైన ప్రక్రియను ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని విజయవంతంగా నిర్వహించారు.చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ప్రస్తుతం ఆరోగ్యంగా సాధారణ జీవితం గడుపుతున్నారు.ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో డాక్టర్ సంతోష్ మోదాని మాట్లాడుతూ డబ్ల్యు పీడబ్ల్యు రిథమ్ సమస్యలను సమయానికి గుర్తించి సరైన చికిత్స తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

## పోలీస్ డ్యూటీ మీట్‌లో రాణించిన పోలీస్ పిఆర్ఓ మోహన కృష్ణ



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** 69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ రాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పి. ఆర్. ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కాభిస్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో రాణించడంతో ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు సంబంధించి శుక్రవారం రాత్రి నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.

## పిల్లల సరదా ఆట విషాదం కావొదు

### యువత గంజాయి కి బానిస కావొద్దు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న వేసవి సెలవులు రానే వచ్చేస్తున్నాయి. వార్షిక పరీక్షలు దగ్గర పడుడుతుండటంతో స్కూళ్లకు సెలవు ప్రకటించే అవకాశాలు ఉండడంతో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సూచించారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో దాదాపు నెలన్నర పాటు పిల్లలకు సెలవులు ఉంటాయి. సెలవులు వచ్చేయడంతో ఇక పిల్లలు ఊర్ల బాట పడతారని అమ్మమ్మ వాళ్లింటికి లేదా బంధువుల ఇళ్లకు వెళ్తున్నారు. ఇక సెలవుల్లో పిల్లల ఆటకు అంతే ఉండదు. ప్రస్తుతం చదువు కూడా ఏమీ లేకపోవడంతో ఆటల్లో పడుతుంటారు. ఇందుకు పెద్దలు కూడా అడ్డు చెప్పరు. అయితే ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక ఊర్లల్లోకి వెళ్లే చిన్నారులు వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు బావులు, చెరువులు వద్దకు వెళ్తుంటారు. అయితే బావులు, చెరువుల వద్దకు పిల్లలు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకపోతే సరదా ఆటలో కూడా ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు లేకపోలేదు.క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేం దుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిల బెడుతుందన్నారు. వ్యక్తిగత, సామాజిక ప్రగతికి అడ్డంకి, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధం. చేతబడి, దెయ్యాలు, జ్యోతిష్యం వంటి గుడ్డి నమ్మకాలను విడనాడి, ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించాలి. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించాలి, నరదృష్టి, క్షుద్రపూజలు వంటి మూఢాచారాలను పాటించకూడదన్నారు.

## కాండ్లి గ్రామంలో నూతన శివాజీ విగ్రహా శంకుస్థాపన

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండల వ్యాప్తంగా చత్రపతి శివాజీ వర్థంతిని ఘనంగా జరుపుకున్నారు.అలాగే రాయపూర్ కాండి గ్రామంలో నూతన ఛత్రపతి శివాజీ విగ్రహ భూమి పూజ గ్రామస్థుల అధ్వర్యంలో నిర్వహించారు.గ్రామస్థులు మాట్లాడుతూ ఛత్రపతి చేసిన సేవలను కొనియాడారు.ఛత్రపతి యువతకు ఆదర్శమని దేశానికి దిక్సూచిగా ఎన్నో కార్యక్రమాలను యుద్ధాలను హిందువుల కోసం ధర్మం కోసం మహిళల గౌరవం కోసం ఎన్నో పోరాటాలు చేశారని వారిని ఆదర్శంగా తీసుకొని విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం..

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని కౌట బి గ్రామానికి చెందిన ఓరుగంటి సురేష్ గత 17 సంవత్సరాలు దేశ సేవ చేసి పదవి విరమణ పొంది స్వగ్రామానికి చేరుకున్నారు.ఈయన తన విధి నిర్వహణలో భాగంగా జమ్మూ కాశ్మీర్,బెంగుళూరు,సిక్కింలతో పాటు ఐక్యరాస్యసమితి తరుపున కాంగో దేశంలో సైతం విధులు నిర్వర్తించారు.కాగా పదవి విరమణ పొంది స్వగ్రామానికి చెరుకున్న అయనకు గ్రామస్థులు,స్నేహితులు,సైన్యంలో పనిచేసి పదవి విరమణ పొందిన వారు,ప్రస్తుతం సైన్యంలో,పోలీస్ శాఖలో కొనసాగుతున్న గ్రామ యువత పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.గ్రామంలో యవత అధిక సంఖ్యలో దేశ సేవకు సన్నాద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి స్వామి,ఉప సర్పంచ్ ఇట్టేడి రమణరెడ్డి,విడిసి అధ్యక్షుడు పిడుగు అశోక్‌రెడ్డి,విడిసీ మాజీ అధ్యక్షుడు బి.శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యాయులు వినాయక్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,సుదర్శన్ గౌడ్,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల ప్రారంభం

**ప్రజాపక్షం/కేరమేరి :** కమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలోని అనార్పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల బోగాడా గూడా గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.మహాత్మా గాశి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ రోడ్డు అందుబాటులోకి రావడం వల్ల గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా,మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామం మరో అడుగు ముందుకు వెస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.వర్షాకాలంలో ఎదురయ్యే బురద సమస్యల నుంచి గ్రామస్తులకు విముక్తి లభిస్తుందని,నాణ్యతా ప్రమాణాలతో పనులను సకాలంలో పూర్తి చేయాలనిన ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు,గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పనుల ప్రారంభం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## అలరించిన అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు

**ప్రజాపక్షం/కుంటాల :** మండలం కేంద్రంలో మహాదేవుని జెండా ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి స్థానిక సర్పంచ్ జక్కుల గజేంధర్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను ప్రారంభించారు.నిర్మల్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి వచ్చిన పేరుమోసిన మల్ల యోధులు అధిక సంఖ్యలో హాజరై కుస్తీ పోటీల్లో హోరాహోరీగా తలపడ్డారు.ఫైనల్‌లో గెలుపొందిన నాందేడ్ జిల్లా బిద్రాలి గ్రామానికి చెందిన విజేత సాయినాథ్‌కు 5000 నగదు బహుమతి అందజేశారు.శాలువాతో సన్మానించారు.ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.మల్లయోధులను చప్పట్లతో పాటు కేరింతలు,ఈలలు వేస్తూ వారిలో రెట్టింపు ఉత్సాహాన్ని కల్పించారు.గ్రామస్థులు,నిర్మల్ జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆర్డీవో రత్నకళ్యాణి పాల్గొన్నారు.ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అధికారులు,పలువురు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అధికారులు నాయకులు మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్,జిల్లా కురుమ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.